# ద్వితీయోపదేశ కాండము 19వ అధ్యాయము

## పారిపోయి బ్రదుకగల పట్టణములు

1 నీ దేవుడైన యెహోవా యెవరి దేశమును నీకిచ్చుచున్నాడో ఆ జనములను నీ దేవుడైన యెహోవా నాశనము చేసిన తరువాత
నీవు వారి దేశమును స్వాధీనపరచుకొని, వారి పట్టణములలోను వారి యిండ్లలోను నివసించునప్పుడు 2 నీవు స్వాధీనపరచుకొనునట్లు
నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశములో మూడు పురములను వేరుపరచవలెను. 3 ప్రతి నరహంతకుడు పారిపోవునట్లుగా నీవు
త్రోవను ఏర్పరచుకొని, నీవు స్వాధీనపరచుకొనునట్లు నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశముయొక్క సరిహద్దులలోగా ఉన్నపురము
లను మూడు భాగములు చేయవలెను. 4 పారిపోయి బ్రదుకగల నరహంతకుని గూర్చిన పద్ధతి యేదనగా, ఒకడు అంతకుముందు తన
పొరుగువానియందు పగపట్టక 5 పొరబాటున వాని చంపిన యెడల, అనగా ఒకడు చెట్లు నరుకుటకు తన పొరుగువానితో కూడ
అడవికిపోయి చెట్లు నరుకుటకు తన చేతితో గొడ్డలిదెబ్బ వేసినప్పుడు, గొడ్డలి పిడి ఊడి వాని పొరుగు వానికి తగిలి వాడు చనిపోయిన
యెడల, వాడు అంతకు ముందు తన పొరుగువానియందు పగపట్టలేదు గనుక 6 వానికి మరణదండన విధిలేదు. అయితే హత్య విషయ
ములో ప్రతిహత్య చేయువాని మనస్సు కోపముతో మండుచుండగా, మార్గము దూరమైనందున వాడు నరహంతకుని తరిమి వాని
కలిసికొని వాని చావగొట్టకయుండునట్లు ఆ నరహంతకుడు పారిపోయి ఆ పురములలో ఒకదానియందు జొచ్చి బ్రదుకును. 7 అందు
చేతను – మూడు పురములను నీకు ఏర్పరచుకొనవలెనని నేను నీకాజ్ఞాపించుచున్నాను. 8 మరియు నీ దేవుడైన యెహోవా నీ పితరులతో
ప్రమాణము చేసినట్లు ఆయన నీ సరిహద్దులను విశాలపరచి, నీ పితరులకు ఇచ్చెదనని చెప్పిన సమస్త దేశమును నీకిచ్చిన యెడల నీవు
నీ దేవుడైన యెహోవాను ప్రేమించుచు 9 నిత్యమును ఆయన మార్గములలో నడుచుటకు నేడు నేను నీకాజ్ఞాపించిన యీ ఆజ్ఞలన్నిటిని
అనుసరించి నడుచుచు, ఈ మూడు పురములుగాక మరి మూడు పురములను ఏర్పరచుకొనవలెను. 10 ప్రాణము తీసిన దోషము నీ
మీద మోపబడకుండునట్లు నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యముగా ఇచ్చుచున్న నీ దేశమున నిర్దోషియొక్క ప్రాణము తీయకుండవలెను.
11 ఒకడు తన పొరుగువానియందు పగపట్టి వానికొరకు పొంచియుండి వానిమీదపడి వాడు చచ్చునట్లు కొట్టి 12 ఆ పురములలో
ఒకదానిలోనికి పారిపోయిన యెడల, వాని ఊరిపెద్దలు మనుష్యులను పంపి అక్కడనుండి వానిని రప్పించి వానిని చంపుటకై హత్య
విషయములో ప్రతిహత్య చేయువానిచేతికి వాని నప్పగింపవలెను. 13 వాని కటాక్షింపకూడదు; నీకు మేలు కలుగునట్లు ఇశ్రాయేలీయుల
మధ్యనుండి నిర్దోషి ప్రాణవిషయమైన దోషమును పరిహరింపవలెను. 14 నీవు స్వాధీనపరచుకొనునట్లు నీ దేవుడైన యెహోవా నీకిచ్చు
చున్న దేశములో నీకు కలుగు నీ స్వాస్థ్యములో పూర్వికులు నియమించిన నీ పొరుగువాని సరివాద్దు రాతిని నీవు తీసివేయకూడదు.

**Deuteronomy 19 :*The cities of refuge, The man-slayer, The murderer.*** 19:1 When the LORD thy God hath cut off the nations, whose land the LORD thy God giveth thee, and thou succeedest them, and dwellest in their cities, and in their houses; 19:2 Thou shalt separate three cities for thee in the midst of thy land, which the LORD thy God giveth thee to possess it. 19:3 Thou shalt prepare thee a way, and divide the coasts of thy land, which the LORD thy God giveth thee to inherit, into three parts, that every slayer may flee thither. 19:4 And this *is* the case of the slayer, which shall flee thither, that he may live: Whoso killeth his neighbour ignorantly, whom he hated not in time past; 19:5 As when a man goeth into the wood with his neighbour to hew wood, and his hand fetcheth a stroke with the axe to cut down the tree, and the head slippeth from the helve, and lighteth upon his neighbour, that he die; he shall flee unto one of those cities, and live: 19:6 Lest the avenger of the blood pursue the slayer, while his heart is hot, and overtake him, because the way is long, and slay him; whereas he *was* not worthy of death, inasmuch as he hated him not in time past. 19:7 Wherefore I command thee, saying, Thou shalt separate three cities for thee. 19:8 And if the LORD thy God enlarge thy coast, as he hath sworn unto thy fathers, and give thee all the land which he promised to give unto thy fathers; 19:9 If thou shalt keep all these commandments to do them, which I command thee this day, to love the LORD thy God, and to walk ever in his ways; then shalt thou add three cities more for thee, beside these three: 19:10 That innocent blood be not shed in thy land, which the LORD thy God giveth thee *for* an inheritance, and *so* blood be upon thee. 19:11 But if any man hate his neighbour, and lie in wait for him, and rise up against him, and smite him mortally that he die, and fleeth into one of these cities: 19:12 Then the elders of his city shall send and fetch him thence, and deliver him into the hand of the avenger of blood, that he may die. 19:13 Thine eye shall not pity him, but thou shalt put away *the guilt of* innocent blood from Israel, that it may go well with thee. 19:14 Thou shalt not remove thy neighbour's landmark, which they of old time have set in thine inheritance, which thou shalt inherit in the land that the LORD thy God giveth thee to possess it.

## సాక్షులు

15 ఒకడు చేయు సమస్త పాపములలో ఏ అపరాధమును గూర్చియే గాని ఒక సాక్షియొక్క సాక్ష్యమును అంగీకరింపకూడదు.
ఇద్దరు సాక్షులమాటమీదనైనను ముగ్గురు సాక్షులు మాటమీదనైనను ప్రతి సంగతి స్థిరపరచబడను. 16 అన్యాయపు సాక్ష్యము ఒకని

మీద చెప్పటకు ఒకడు నిలువబడి నేరము మోపుటకై అబద్ధమాడినయెడల 17 ఈ వివాదముగల ఇద్దరు మనుష్యులు యెహోవా
సన్నిధిని, అనగా ఆ కాలములోనున్న యాజకుల యెదుటను వ్యాయాధిపతుల యెదుటను నిలువ వలెను. 18 ఆ న్యాయాధిపతులు
బాగుగా విమర్శించిన తరువాత వాని సాక్ష్యము చెప్పిన సంగతి వెల్లడి యైనయెడల,వాడు తన సహోదరునికి చేయ తలంచినట్లే వానికి
చేయవలెను, 19 అట్లు మీ మధ్యనుండి ఆ చెడుతనమును పరిహరించుదురు. 20 మిగిలినవారు విని భయపడి నీ దేశమున అట్టి
దుష్కార్యము ఇకను చేయకుందురు. 21 నీవు ఎవనిని కటాక్షింపకూడదు. ప్రాణమునకు ప్రాణముకంటికి కన్ను పంటికి పల్లు చేతికి
చెయ్యి కాలికి కాలు మీకు విధి.

***The punishment of false witnesses.*** 19:15 One witness shall not rise up against a man for any iniquity, or for any sin, in any sin that he sinneth: at the mouth of two witnesses, or at the mouth of three witnesses, shall the matter be established. 19:16 If a false witness rise up against any man to testify against him *that which is* wrong; 19:17 Then both the men, between whom the controversy *is,* shall stand before the LORD, before the priests and the judges, which shall be in those days; 19:18 And the judges shall make diligent inquisition: and, behold, *if* the witness *be* a false witness, *and* hath testified falsely against his brother; 19:19 Then shall ye do unto him, as he had thought to have done unto his brother: so shalt thou put the evil away from among you. 19:20 And those which remain shall hear, and fear, and shall henceforth commit no more any such evil among you. 19:21 And thine eye shall not pity; *but* life *shall go* for life, eye for eye, tooth for tooth, hand for hand, foot for foot.